మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 17 మే 2024 పేజీలు 8



## నెలాఖరులోపు పాఠశాలల్లో
# ప్రగతి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆద్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన అభివృద్ధి నిర్మాణ పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 30 లోపు పాఠశాలలో వివిధ నిర్మాణ, అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేస్తే, జూన్ మొదటి వారంలో పాఠశాలలకు రంగులు వేయించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎన్ని నిర్మాణ పనులు మంజూరయ్యాయి? ఎన్ని ప్రారంభించారు? ఇంకా ఎన్ని ప్రారంభించాల్సి ఉందని కలెక్టర్ పంచాయతీరాజ్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభించాల్సి ఉన్న పనులను రెండు రోజుల్లో మొదలుపెట్టి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మరికల్ మండలకేంద్రంలోని పాఠశాలలను పరిశీలించి, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని, వెంటనే ఆయా పాఠశాలల్లో నిర్మాణ పనులను పూర్తి చేయాలని పీఆర్ డిఈఈని ఆదేశించారు. అలాగే మద్దూరు, కోస్గి మండలాల్లోనూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేప్పటిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. కేజిబివి పాఠశాలల ప్రహరీల పనులకు ఎస్టిమేట్ తయారు చేసి పనులు ప్రారంభింపజేయాలని చెప్పారు. ఊట్కూరు మండలంలోని కొల్లూరు, పెద్దపొర్ల, మొగ్దుంపూర్ పాఠశాలల్లో ప్రతిపాదించిన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మాగనూర్ మండలంలోని వడ్వాట్ గ్రామ పాఠశాలలో ఎందుకు పనులు నిలిచి పోయాయని ఏఈని ప్రశ్నించారు. ఎలాంటి సమస్య లు వచ్చినా సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనప కలెక్టర్ మయాంక్ మిత్తల్, డిఆర్‌డిఓ రాజేశ్వరి, సిపిఓ జివరత్నం, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, అన్ని మండలాల పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో..
# పాత రిజర్వేషన్లు కోనసాగేనా ?

### ● కొత్త రిజర్వేషన్లు అమలు చేస్తారా? ● గ్రామీణ నాయకులు, ఆశావాహుల్లో ఉత్కంఠ

**లింగాల, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ముగియడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఊహాగానాలు గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నాయి. జూన్ చివరి నాటికి సర్పంచ్, జెడ్పిటిసి ఎన్నికలు పూర్తి చేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఆశావాహులు గ్రామాల్లో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లు కొనసాగు తాయా లేక కొత్తగా రిజర్వేషన్లు అమలు చేస్తారా అన్నదే ప్రశ్నార్థకంగా మారడంతో తీవ్ర గందరగోల పరిస్థితులు నెలకొన్నది. గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి కాలం 2024 జనవరి 31ముగియగా ఫిబ్రవరిలో గ్రామపంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉంది.కాని ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపం చాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన విధించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒకసారి చొప్పున రెండు పర్యాయాలు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుత ుందని చట్టం చేసింది. 2023 శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాలపరిమితి, (రెండుపర్యాయాల రిజర్వేషన్) ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తుందా లేదా కోనసాగిస్తుందా అనేది చర్చనీయాం శమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న స్థానిక నేతలు రిజర్వేషన్ గురించి ఆలోచనలో పడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు సర్పంచ్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.




మండలంలో గ్రామ

మిగతా 2లో

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ తహ సిల్దార్ కార్యాలయంలో

మిగతా 2లో

# మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడడానికి కారణాలు తెలుసుకొని, వచ్చే విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఫలితాలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యాశాఖ ప్రణాళిక అంశాలపై గురువారం గద్వాలలోని ఐడిఓసి కాన్ఫరెన్స్‌హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎస్ఎస్ సి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో నిలవడం సరికాదని, మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వేధిస్తోందన్నారు. పరీక్షలకు ముందు పదవ తరగతి విద్యార్థుల పై పర్యవేక్షణ చేసేందుకు

మిగతా 2లో

## పాత రిజర్వేషన్లు కొనసాగేనా

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాకుండానే ప్రస్తుత ప్రభుత్వం రిజర్వేషన్ మార్పు చేస్తే పలానా గ్రామానికి పలాన రిజర్వేషన్ వస్తుందని ఆశావాహులు లెక్కలు వేసుకుంటున్నారు. పోటీకి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు ఇప్పటి నుంచే పోటీ చేస్తానని బహిరంగంగానే గ్రామస్తులకు చెప్పుకుంటు దవాత్‌లు ఏర్పాటుచేస్తున్నారు. జూలైలో జిల్లా పరిషత్ పాలకమండలి పదవి కాలం ముగిస్తుండలతో గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్ ఎన్నికలు ఒకేసారి రాబోతుండడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏది ఏమైనా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఇన్చార్జి నాబార్డ్ డీడీఎం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి నాబార్డ్ డీడీఎం డి. మనోహర్ రెడ్డి ఈ రోజు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీరితో పాటు ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తరఫున జిల్లాకు గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో రుణాలు అందించాలని కోరారు.

## భారీ వర్షం : తడిసి ముద్దయిన నేల
### - జాతీయ రహదారిపై వాహనాలకు ఇబ్బందులు

**అడ్డాకుల మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు అకస్మాత్తుగా మబ్బులు ఏర్పడి గాలి వానతో గంటన్నర సమయం భారీ వర్షం కురవడంతో నేల తడిసి ముద్దయింది ఎండల వేడిమి నుంచి గత నెల రోజుల నుండి విలవిలలాడిన ప్రజలకు వర్షం రాకతో ఉపశమనం కలిగింది వాతావరణం చల్లబడడంతో ఎండ నుండి ఉపశమనం కలిగిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు భారీ వర్షం రాకతో డ్రైనేజీలు రోడ్లపై వర్షం నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలిగింది ఇది ఇలా ఉండగా 44వ జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు గాలి వానతో కూడిన వర్షం రావడంతో ముందు వెళ్లే వాహనాలు కనిపించక ఎక్కడ ఎక్కడ వాహనాలు నిలిచిపోయాయి మూడున్నర నుంచి మెల్లిగా ప్రారంభమైన వర్షం 5 గంటల వరకు ఏకధాటిగా వర్షం కురవడంతో కరెంటు అంతరాయం ఏర్పడి ఇబ్బందులకు గురయ్యారు ఏది ఏమైనా గురువారం కురిసిన వర్షానికి రైతులకు దుక్కులు దున్నేందుకు అదునుగా ఉందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## మృతురాలు కుటుంబ సభ్యులను ఓదార్చిన బండ్ల రాజశేఖర్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆంజనేయులు భార్య మంణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బండ్ల రాజశేఖర్ రెడ్డి అక్కడికి వెళ్లి మృతురాలకు పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి ఆంజనేయులు, సూరి, చిన్నపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలుసద్వినియోగం చేసుకోవాలి
### - మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి

**బాలానగర్ మేజర్‌న్యూస్:** తొలకరి వర్షముల తర్వాత వెంటనే వితుకొనే పచ్చిరొట్ట విత్తనాలైనటువంటి జనుమును సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని, అవసరమైన అన్నదాతలు సద్వినిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి సూచించారు. శుక్రవారం నుండి ఏఆర్ఎస్‌కే -2 దుకాణము నందు రైతులకు 65 శాతం రాయితీ పై అందుబాటులో ఉంటాయని తెలిపారు. విత్తన సంచి పరిమాణం 40 కిలోలకు రైతు చెల్లించవలసిన ధర 1448 రూపాయలని పేర్కొన్నారు. ఈ విత్తనాలు సాగుచేసి నెలలో కలియ దున్నటం వలన భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి తద్వారా సేంద్రియ కార్బణము పెంచుట ద్వార నేల సారవంతమగుటకు దోహద పడుతుందని వ్యవసాయ అధికారి ప్రశాంత్ తెలిపారు.

# మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



కొంతమంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో జూన్ నెలలోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేక అధికారులుగా నియమించ నున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. బడి బయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్ శాఖ, బాలల సంరక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి నెల ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో ఉండి చదువుకునే విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శ్వేత ప్రియదర్శిని, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, డి సి ఈ బి సెక్రటరీ ప్రతాపరెడ్డి, సెక్టోరియల్ అధికారులు హంపయ్య, ఎస్తేరు రాణి, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై రైతుల కన్నెర్ర
### - రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన రైతులు బిఆర్ఎస్ శ్రేణులు. రైతులు పండించిన వరి ధాన్యాలను వెంటనే కొనాలని, వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, అధినేత కేసిఆర్ పిలుపుమేరకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం నాడు నిరసన తెలియజేసరు. బిఆర్ఎస్ నాయకులూ,పార్టీ శ్రేణులు. పోలింగ్ ముగిసిన తెల్లారేసరికి వడ్లకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అంటూ చేసిన ప్రకటనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో రైతులు పండించిన వరి ధాన్యంపై క్వింటాల్ కు 500 బోనస్ ,ను రైతులకు అందజేయాలని పండించిన వరి ధాన్యమును వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల రైతులు మరియు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, మాజీ మూడ డైరెక్టర్ కర్ణం రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ శివానంద్, మరియు మండల పార్టీ నాయకులు కురువ రాందాస్, మరియు దేవరకద్ర, కౌకుంట్ల మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)



ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా మాజీ శాసనస భ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు కన్నెర్ర చేయాలని. రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500/- బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నర్సింహా గౌడ్, రాజేష్ గౌడ్, మక్తల్ బి.ఆర్.యస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు బి.ఆర్.యస్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మరియు వార్డ్ కౌన్సిలర్లు అన్వర్ హుసేన్, జగ్గాలి రాములు, మొగులప్ప బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**కృష్ణ మేజర్ న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గుడేబల్లూర్ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. శివయ్య వ్యవసాయ పొలం సమీపంలో గుర్తుతెలియని మగ శవం పడి ఉండటంతో స్థానికులు సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మృతదేహం రాయచూరు జిల్లా జరకల్ గ్రామం బళ్ళారి దండు మహదేవ్ తండ్రి హనుమంతు (43) మృతిడికి భార్య సునీత ఒక కొడుకు కూతురు ఉన్నారు. మహదేవ్ ఇంట్లో గొడవల వల్ల మల్లాపూర్ గ్రామంలో వాళ్ళ అమ్మతో ఒక్కడే ఉంటు రోజు మద్యానికి బానిసైన వారం రోజుల క్రితం గుడేబల్లూర్ గ్రామానికి కళ్ళు తాగడానికి వచ్చి అనుమానాస్పద స్థితిలో మరణించాడంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వాళ్ళ బంధువులకు అప్పగించి మృతిడి అన్న తిమ్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**IN THE COURT OF THE DISTRICT CONSUMER DESPUTES REDRESSAL COMMISSION AT MAHABUBNGAR**
**C.C.No.66 of 2023**

Between
M.P.PRAVEEN KUMAR
…. Complainant
And
Akshara Chit Funds Pvt. Ltd., Mahabubnagar Rep. by its foreman
……. Opposite Party-1

To
Akshara Chit Funds Pvt. Ltd., Rep. by its foreman, H.No.55-1-9, 1st Floor, Laxminagar Colony, Opp: Padmavathi Colony Bus Stop, Hyderabad Road, Mahabubnagar, TS – 509 002
…. Opposite Party – 1

Take notice that the above case is filed by the complainant u/s 35 of the Consumer Protection Act 2019 against you ie., the opposite partie No.1 above. The above case stands posted on 04-06-2024 before this Hon'ble Commission for your appearance. Hence it is hereby directed to appear you before this Hon'ble Commission on thy said date ie., on 04-06-2024 at 10:30am in person or through an Advocate without fail. Otherwise the matter will be decided against you on the material facts available on record.

**"BY ORDER OF THE COMMISSION"**

**AAKYAPOGU ADAMS,**
**Advocate**
**Office H.No.1-6-67/5,**
**1st Floor, Naaz Complex,**
**Yerrasatyam X Road,**
**Mahabubngar**

## 2 గంటలు విద్యుత్ అంతరాయం : ఏఈ

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కొల్లూరు సబ్ స్టేషను33/11కేవి లైను పోమాల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యాత్ అధికారుల సూచనల మేరకు నేడు బాలానగర్ నుంచి వచ్చే 33 /11కేవి లైను ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు వరకు లైను మరమ్మత్తులు జరుగుతున్నాయి నవాబ్‌పేట విద్యుత్ ఏఈ సూచించారు. కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉండే గ్రామాలు కొల్లూరు. కేశరావ్ పల్లి. బటోనిపల్లి తాండ సత్రోనిపల్లి తాండ. చౌడూరు. రంగంపల్లి. దేపల్లి. కాకర్జల్ తాండ. జంగమాయిపల్లి. పోమల్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలు అయిన పోమల్. కామారం. పుటోనిపల్లి. అమ్మాపూర్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది అని విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## ముమ్మరంగా అడ్మిషన్ డ్రైవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అధ్యాపకులు ముమ్మురంగా అడ్మిషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సిలార్ పల్లి గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్య కోసం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కావాలని విజ్ఞప్తి చేశారు, విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపోందిచడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకింగులతో మంచి ఫలితాలు సాధించారని సీనియర్ అధ్యాపకులు సదానందం గౌడ్ తెలిపారు, ఉచిత పుస్తకాలు, స్టడీఅవర్స్ నిర్వహణ, ఎంసెట్ ఫ్రీ కోచింగ్, మలబార్ గోల్డ్ ట్రస్టు ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని సదానందం గౌడు పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కళాశాలలో చేరాలని కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, మల్లేష్, శ్రీనివాస్, భీమేశ్, రాజేష్, బాల్ రాజ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నవాబ్‌పేట మండల కేంద్రంలో డాక్టర్ నరేష్ చంద్ర ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనిచేసే ఆశా కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డెంగ్యూ వ్యాధి నివారణకు సంబంధించిన నినాదాలు చేస్తూ డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ చంద్ర మాట్లాడుతూ వ్యాధి నివారణకు సంబంధించిన చర్యలు, సంక్రమణ, లక్షణాలు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి అని, నివారణ చర్యల్లో భాగంగా వ్యక్తి గతంగా సామాజిక పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శరభ లింగం, రాఘవేందర్, అవినాష్, వినోద్, రాములు వాహబ్, పుష్ప,రంజిత, ఇందిరమ్మ రాములమ్మ కృష్ణవేణి శకుంతల బాలమ్మ, కలమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా10 మందికి గాయాలు



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా అయిజ మున్సిపాలిటీ సమీపం గద్వాల రోడ్డులో కట్టకింద తిమ్మప్ప స్వామి గుడి దగ్గర కూలీలతో వెళుతున్న వెంకటేష్ ట్రాలీ ఆటో బోల్తా పడి 8 నుంచి 10 మంది కూలీలకు తీవ్ర గాయాలు ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే కట్ట కింద తిమ్మప్ప గుడి దగ్గర ఉన్న ఎల్ల స్వామి పొలానికి ట్రాలీ ఆటోలో కూలీలుగా వెళ్లారు ఈ క్రమంలో వేగంగా వెళుతున్న ట్రాలీ ఆటో అదుపుతప్పి ప్రమాదం సంభవించింది ప్రమాదం జరిగిన వారిని స్థానిక బ్రహ్మ రెడ్డి హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించారు తీవ్రగాయాలైన వారిని హుటాహుటిన కర్నూల్ హాస్పిటల్ తరలించారు. ఈ విషయం తెలిసిన అయిజ ఎస్ఐ విజయభాస్కర్, పోలీసులు సంఘటన స్థలానికి పంపించారు. కూలీలు వల్లూరు పేట, మ్యాకలపేట, చెందినవారని పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

### - లోన్ ఆప్స్ ద్వారా అప్పు...మీ ప్రాణాలకు ముప్పు - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే టోల్ ఫ్రీ 1930కి లేదా డయల్ 100కి కాల్ చేయండి

**నారాయణపేట, మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చిందనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ కోరారు.

## జాతీయ డెంగ్యూ నియంత్రణ దినోత్సవము అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్యులు

### - జెండా ఊపి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి




**నారాయణపేట, మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో గురువారం నాడు జాతీయ డెంగ్యూ నియంత్రణ దినోత్సవము పురస్కరించుకొని నారాయణపేట పట్టణం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో సిబ్బంది నినాదాలతో సావర్కర్ చౌరస్తాకు చేరుకోవడం జరిగింది. ముందుగా డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాది "ఏడిస్ ఈజిట్కప్టై" ఆడదోమ కుట్టడం వలన ఈ వ్యాది వస్తుందని, ఈ వ్యాధిని నివారించాలంటే ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా–కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు..ప్రతి ఒక్కరు నీటి పాత్రలపై మూతలు పెట్టడం వల్ల కోమల వృద్ధిని అరికట్టవచ్చని, అదే విధంగా ప్రతి ఆశ కార్యకర్త, ఆరోగ్య సిబ్బంది తమ వంతుగా దోమలు వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వ్యావు, ఫైలేరియా మొదలగు వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘువేంద్రరెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి నిర్ధారణ పరీక్ష, చికిత్స అస్పత్రులలో ఉందని తెలిపారు. డెంగ్యూ కారక దోమలు పగటిపూట మాత్రమే కుట్టు తాయని, డెంగ్యూ యొక్క లక్షణాలు తీవ్ర జ్వరం, శరీరంపై దద్దుర్లు, తలనొప్పి, కండరాలు కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, రక్తశ్రవం లాంటి లక్షణాలు వుంటాయని తెలిపారు. అదే విధంగా ర్యాలీలో భాగంగా డెంగ్యూ వ్యాధి నియంత్రణకై సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ అందరి ద్వారా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శైలజ డిఐఓ, డాక్టర్ సాయిరాం పిఓ(టి. బి), భిక్షపతి డిపిఓ, వైద్యాధికారులు– డాక్టర్ బాలాజీరావు, నర్సింహారావు, ఎమ్ ఎల్ హెచ్ పిలు – శృతి, నవ్యదీప్తి, చందన, ఎంపిహెచ్ఈలు– విజయ్ ప్రకాష్, గోవింద్ రాజ్, ఎంపీహెచ్ఎస్ తచితా రాణి, యాదమ్మ, గౌతమ్ రెడ్డి, శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్లు గోవిందరావు, బుగ్గేశ్వర్, శివ శేషమ్మ, జయంతి పుష్ప పుష్పలత రామేశ్వరి సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్స్ శివకుమార్, నరేష్ ఆశకార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## తడుస్తున్న వరి ధాన్యాన్ని చూసి రైతుకు సాయం చేసిన యువకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** తడుస్తున్న వరి ధాన్యాన్ని రోడ్డు మార్గంలో వెల్తున్న యువకులు చూసి రైతుకు సాయం చేసి అదే వర్షంలో రైతులకు అండగా నిలిచి పలువురి ప్రశంసలను అందుకున్నారు.నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ తన స్నేహితులు హరి నాయక్ చందర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ సామ్య నాయక్ వినోద్ నాయక్ అరుణ్ నాయక్ లు కలిసి గురువారం జడ్చర్ల నుండి గుబ్బడిగుచ్చ తండాకు ప్రయాణం చేస్తున్న క్రమంలో రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో అప్పుడే కురిసిన వర్షంలో చెన్నై వెల్లి గ్రామ రైతు పొనుగంటి శంకర్ అనే రైతుకి రోడ్ మీద ఆరబెట్టిన వరి ధాన్యం తడుస్తుండగా అదే వర్షంలో తడుస్తున్న వరిని చూసి రైతులకు అండగా అక్కడి నుండే ప్రయాణిస్తున్న ప్రేమ్ కుమార్ తో పాటు తన స్నేహితులు కలిసి అక్కడే వారి వాహనం ఆపి రైతుల వరి దగ్గరకి చేసి ప్లాస్టిక్ కవర్ ను కప్పి వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా చెన్నవెల్లి రైతు పోనీగంటి శంకర్ వారికి ఆనంద భాష్పాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో –డెంగ్యూ వ్యాధిని నివారిద్దామని నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు డెంగ్యూ వ్యాధి రాకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సూచించారు రానున్న వర్షాకాలం లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారానికి ఒక రోజు డ్రై డే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రాము సూపర్వైజర్ మరియమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లు పెంచాకే ఎలక్షన్లు నిర్వహించాలి – బీసీ సేన డిమాండ్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సేన నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీసేన కార్యాలయంలో మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల ప్రధాన కార్యదర్శి గౌడుగు నరసింహులు, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు త్వరితగతిన బీసీ కులాల గణన జరిపి, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, హామీని విస్మరించి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీసీ కార్పొరేషన్ బీసీ ఫెడరేషన్లకు తక్షణమే నిధులు కేటాయించి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి 100శాతం రాయితీతో వృత్తిదారులకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల నగదు అందించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గౌడుగు నర్సిములు, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, మండల నాయకులు గోపాల్, పట్టణ అధ్యక్షులు శివరాములు, వెంకటేష్, కావలి రాములు, నరేందర్ యాదవ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ర్యాలీ



**మక్తల్, మేజర్ న్యూస్** మఖ్తల్ పట్టణంలోని సీహెచ్ సీ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కర్ని పీహెచ్ సీ ఆధ్వర్యంలో సమాజంతో మమేకమై డెంగ్యూను నియంత్రిద్దాం అనే నినాదంతో జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ఎడిస్ ఈజిప్టి అనే దోమ కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని, తీవ్రమైన జ్వరం, తలనొప్పి, శరీరంపై దుద్దుళ్ళు, రక్త స్రావం వంటి లక్షణాలు ఉంటాయని, వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకోవాలని అన్నారు. దోమలను ఇంటి పరిసరాల్లో ఉండకుండా చూసుకోవాలని, చెత్త చెదారం, మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డా.తిరుపతి, డా.సయ్యద్ హబీబ్, డా.వినోద్, డా.మల్లిఖార్జున్, డా.సమీనా, డా.విరోజ, డా.శ్రీలత, డా.నజీరా, సిబ్బంది శ్రీధర్, నర్సింగమ్మ, సాయిబాబా, యాదగిరి, చిన్న కేశవులు, ఏఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## కరెంటు తీగలకు తగిలినా చెట్ల కొమ్మలను తొలగిస్తున్న విద్యుత్ అధికారులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు, రాబోయే వర్షాకాలంలో వర్షానికి గాలికి చెట్లు, కొమ్మలు ఊగి కరెంటు తీగలపై పడడం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అందుకు విద్యుత్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్లకోమ్మలను విద్యుత్ అధికారులు గురువారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పట్టణ ప్రజలు దయ చేసి విద్యుత్ వైర్ల కింద కరెంట్ తీగలకు తగిలేలా పెద్దగా పెరిగే చెట్లను కాకుండా, చిన్నగా పెరిగే చెట్ల మొక్కలు నాటాలని అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సత్య హరిచంద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్లు పంపిణీ



**చారకొండ మేజర్‌న్యూస్:** జూపల్లిలో సత్యహరిచంద్ర పౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు ఆధ్వర్యంలో వికలాంగులకు వీలు చైర్లు, చేతి కర్రలు పంపిణీ చేశారు. శాలివాహన సంఘం అధ్యక్షులు గోపాల్ దేశపతి, వడ్డె లింగమయ్య, అశోక్, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మరో గ్యారంటీ ధాన్యం కొనుగోలుపై రూ. 500 బోనస్ మాట మార్చినందుకు నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గురువారం రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలు ఒక్కొకటిగా బయట పడుతున్నాయని, ఇప్పటికే రైతులకు రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అనే విధంగా ఎన్నికలకు ముందు ధాన్యంపై క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తామని కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని మెలిక పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. వరికి రూ. 500 బోనస్, మొక్క జొన్నలకు రూ. 330, చెరుకు రూ.850 , పప్పు ధాన్యాలపై రూ. 300 నుండి రూ.500, పసుపు, మిర్చి రూ.800 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకపోగా రైతులపై కక్ష్య కట్టి వేధించడాన్ని బి.ఆర్.ఎస్ ఖండిస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్తిగింజను మద్దతు ధరతో కొనుగోలు చేసి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల మద్దతుతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్, మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సేనాపతి , కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, డ్యానియల్, సూర్యవంశం గిరి, సయ్యద్ జమీల్, పానుగంటి సురేష్, వడ్డేమాన్ రవి, నాగరాజు, శ్రావణ్ కుమార్, యుగంధర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, గొర్ల బాలయ్య, జానంపేట శ్రీను, చిట్యాల రాము, చందాపుర్ శ్యామ్, రాము, రామస్వామి, తోట శ్రీను,అరీఫ్, ఇంతియాజ్, అంజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపల్లి వాసి విజయ కుమార్ డాక్టరేట్ - వ్యవసాయ కుటుంబం నుండి డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వనపర్తి పిజి సెంటర్లో మైక్రో బయాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ విభాగం నుండి అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు. విజయ్ కుమార్ ప్రాథమిక విద్యను ఊరుకొండ పేట మండలంలోని నర్సంపల్లి గ్రామంలో హై స్కూల్ విద్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉరుకొండపేట ఇంటర్మీడియట్ విద్య ఉషోదయ జూనియర్ కాలేజీ కల్వకుర్తి మరియు బిఎస్సి డిగ్రీ డాక్టర్ బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్లలో పూర్తి చేసి, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ పాలమూరు విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేసి, అధ్యాపక వృత్తిలో 12 సంవత్సరాల అనుభవం గడించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సెట్ ఎగ్జామినేషన్ పాసై, తద్వారా పాలమూరు యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగం నుండి పిహెచ్డి అడ్మిషన్ పొందారు. పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో రెమిడీయేషన్ స్టడీస్ ఆన్ ఫిజికో కెమికల్ మరియు మైక్రో బయోలాజికల్ అనాలసిస్ ఆఫ్ వాటర్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ పెద్ద చెరువు మహబూబ్నగర్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి పాలమూరు విశ్వవిద్యాలయం నుండి అత్యున్నత డిగ్రీ పీహెచ్డీ పొందారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్బి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్ , కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజ్ కుమార్, సూపర్వైజర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి అభినందించారు. విజయ్ కుమార్ ను తల్లిదండ్రులు, భార్య మరియు అన్న పాండుగౌడ్, నర్సంపల్లి గ్రామం నుండి తొలి విద్యావంతుడు తొలి డాక్టర్ అయినటువంటి విజయ్ కుమార్ ను గ్రామ పెద్దలు అభినందించారు.

## కార్మికుల వేతనాల చెల్లింపు పరిశీలనకై ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాలి

**- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**

**- రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి ఎదుట నిరసన**







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో లక్షలాది మంది కార్మికుల వేతనాల చెల్లింపులో యాజమాన్యాలు తీవ్రమైన శ్రమ దోపిడికి గురి చేస్తున్నాయని, వీటిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాల చెల్లింపుల పరిశీలనకై స్పెషల్ ఐఏఎస్ అధికారిని నియమించి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వనపర్తి ఆసుపత్రి కార్మిక యూనియన్ ఏఐటీయూసీ నేత గంధం బాలరాజు అకాల మృత్తిలో భాగంగా వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో బాలరాజు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసి నేతృత్వంలో కార్మికులు ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.... ఆస్పత్రి కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే జీవనం సాగేది ఎలా అని ప్రశ్నించారు. ఏజెన్సీ అక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ జరుగుతుందని దీనికి కార్మికులకు న్యాయం జరిగే వరకు అధికారులకు కార్మికులకు పూర్తిగా సహకరిస్తామని కానీ విచారణ పేరుతో కార్మికుల వేతనాలు పెండింగ్ లో ఉంచడం చేత కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. విచారణ పూర్తయ్యేవరకు వరకు సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులతో కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 20 సంవత్సరాల పాటు పారిశుద్ధ్య పేషంట్ కేర్ కార్మికుడిగా రోగులకు ఎనలేని సేవలు చేసిన గంధం బాలరాజు గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారని అన్నారు. గంధం బాలరాజు ఆసుపత్రి కార్మికులకు జరుగుతున్న శ్రమ దోపిడిపై తనదైన శైలిలో కార్మికులను కూడగట్టాడని, ఆస్పత్రి కార్మికుల హక్కులకై జరిగిన పోరాటంలో బాలరాజు పాత్ర మరువలేనిదని కొనియాడారు. బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి బ్రాంచ్ ఏఐటియుసి యూనియన్ నాయకులు గంధం శ్రీను, నరసింహ, దర్గా స్వామి, కుమార్, మహేష్, షా బాజ్, ఉదయ్, మణికంఠ, ఆనంద్, శ్రీకాంత్, అశోక్, కళావతి, ఇందిరా, శకుంతల, గోవిందమ్మ, భాగ్యమ్మ, పద్మ, కాలేశ్వరమ్మ, రాములమ్మ, మంజుల, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కార్యాలయ దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజావాణి,సి.ఎం.కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రవి నాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రజా వాణి,సి.ఎం. కార్యాలయం నుండి వచ్చిన పెండింగ్ దరఖాస్తులు, ధరణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలకు, లే అవుట్ల అనుమతి తదితర అంశాలపై తహశీల్దార్ లు,అర్.డి.ఓలతో వెబెక్స్ సమావేశం ద్వారా సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ మైనింగ్,అక్రమ రవాణా పై మైనింగ్ అధికారులు తనిఖీ లు నిర్వహించి పెనాల్టీలు విధించాలన్నారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు రెవెన్యూ అధికారులు పరిష్కరించాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి.అర్.లు,తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## రైతులపై బిఆర్ఎస్ నాయకుల మొసలి కన్నీరు

**- గత ప్రభుత్వం పంటలు నీట మునిగితే పైసా కూడా ఇవ్వలే**

**- మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు**




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలోనే ఇంత అన్యాయమంటూ రైతులపై బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కార్చుతున్నారని మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నాయకులు కెసిఆర్, హరీష్ రావు, నిరంజన్ రెడ్డిల హయంలోనే రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి ఉంటే బాగుండేదని, ఇప్పుడు రుణమాఫీ చేస్తానని చెయ్యకుండా 2023 జులైలో బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫార్డర్ల జాబితాలో చేర్చిన ఘనత బి ఆర్ఎస్ కే దక్కిందని ఆయన విమర్శించారు. రైతులపై మొసలి కన్నీళ్లు కారుస్తూ వనపర్తి జిల్లాల్లో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాలు చేయడం సిగ్గు చేటని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని గత బిఆర్ఎస్ పార్టీ లీడర్లు అనేక వేదికలపై ప్రగాల్బాలు పలికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతు బంధు లాంటి విప్లవాత్మక పథకం తీసుకొచ్చామని, అలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని ఇప్పటికీ చెబుతున్నారని అన్నారు. ఒక్క రైతు బంధు మినహా వ్యవసాయానికి సంబంధించి మిగిలిన అన్ని పథకాలు, సబ్సిడీలను ప్రభుత్వం అనధికారికంగా ఆపేసిందని, వనపర్తి పట్టణంలో 2021లో నల్లచెరువు, ఈదుల చెరువు కింద ఉన్న పంట వర్షాలు బాగా కురవడంతో మునిగినా వ్యవసాయ అధికారులు చూసి వెళ్లారే తప్పా పంట నష్టం పైసా కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. రైతులు పంట నష్టపోతే సర్కారు వానాకాలం లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగితే పైసా కూడా ఇయ్యని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం నష్టం అంచనాలు కూడా తయారు చేయడం లేదని, ఒక్క రైతు బంధు మాత్రమే ఇచ్చి తమది రైతు ప్రభుత్వం అనడం సమంజసం కాదని ఆయన అన్నారు. గత వానాకాలంలో 2021 అక్టోబర్, నవంబరు నెలల్లో కురిసిన వర్షాలకు పంటలు భారీగా దెబ్బతిన్నాయని, పంట ఎందుకూ పనికిరాకుండా పోయిన కూడా ప్రభుత్వం పైసా పరిహారం ఇయ్యలేదని ఆయన తెలిపారు

## విద్యావంతులైన నాయకుల కోసం ఊరి అభివృద్ధి ఎదురు చూస్తుంది

**- సామాజిక కార్యకర్త పండరీనాథ్**



**నవాబ్ పేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది మరియు త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది మరియు వచ్చే నెల జూన్ ఆఖరి వారంలో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అదే తరుణంలో గ్రామంలో సర్పంచ్ నేను అంటే నేను అని పోటాపోటీ వాతావరణం నెలకొంది. కొన్ని గ్రామంలో నేను డబ్బులు ఇస్తా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోగలరు అని ఇప్పటికే బేరసాలు కూడా మొదలు పెట్టారు అని సంకేతాలు. ఇలాంటి బేరసాలకు స్వస్తి పలికి నిజమైన నాయకులకు, నిస్వార్ధ నాయకులకు, గ్రామం కోసం పాటుపడే, గ్రామం అభివృద్ధి కోసం తాపత్రయం పడే నాయకున్ని, గ్రామం రూపురేఖలు మార్చే విద్యవంతున్ని, గ్రామంన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత గల నాయకుణ్ణి సర్పంచ్‌గా ఎన్నుకొని బాధ్యతను అప్పగించాలని సామాజిక కార్యకర్త కే పండరినాథ్ పేర్కొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి - కలెక్టర్ జి.రవి నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** అమ్మఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశం మందిరం నుండి వెబెక్స్ ద్వారా ఎం.పి.డి. ఓ,ఎం. ఈ.ఓ మండల ప్రత్యేక ,ఇంజనీరింగ్, ఏ.పి. ఎం.లు,మండల నోడల్ ఆఫీసర్ ,కాంప్లెక్స్ స్కూల్ హెడ్ మాస్టర్ లతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై మండలంల వారీగా పాఠశాలల్లో చేపట్టిన పనుల పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, మేజర్ మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టే పనులు మండలం ల వారీగా సమీక్షిస్తూ ఇంకా పనులు మొదలు పెట్టని పాఠశాలల్లో వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ల పనుల అంచనాల్లో 25 శాతం నిధులు ఎం.పి.డి.ఓలకు విడుదల చేసినట్లు, ఎం.పి.డి.ఓల ద్వారా వి.ఓ.లకు చేరుతాయన్నారు. మండలంలో ఎం.పి.డి. ఓ.లు,ఎం.ఈ. ఓ.లు, ఏ.పి.ఎం.లు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేయాలని, పాఠశాలలు ప్రారంభంకు ముందు పూర్తి చేయాలని అన్నారు. మండల అధికారులు అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. పనులకు సంబంధించి మెటీరియల్ ప్రోక్యూర్ చేసుకోవాలని, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ యూనిఫాం క్లాత్ 18న వస్తుందని, ఎం.ఈ.ఓ.లు మండలంలో గుర్తించిన మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, డి.అర్.డి. ఓ.నర్సింహులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఎదుట్ల గ్రామానికి చెందిన ముష్టి బొజ్జన్న (70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బొజ్జన్న మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన మానవతా అత్యుత్పథంతో స్పందించి రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు డి విష్ణు డీలర్ రాములు ఏ విష్ణు పర్వతాలు హొటల్ రాములు పెద్ద రాములు ఈశ్వరయ్య చిన్న రాములు నాగశేషి చాకల్ కోటయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత తూడి శ్రీనివాస్ రెడ్డి పెళ్లి రోజు వేడుకలు

**- ఆశీర్వదించిన వనపర్తి అయ్యప్ప సేవా సమితి సభ్యులు**



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త , తూడి ఇన్‌ఫ్రా స్ట్రక్షర్ మేనేజింగ్ పార్ట్‌నర్ తూడి శ్రీనివాస్ రెడ్డి –సాహితి దంపతుల పెళ్లి రోజు వేడుకలు గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వనపర్తి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామంలో ఘనంగా శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తూడి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయాగ్రామాలలోనియువజన సంఘాలు గురువారం సాయంత్రం శ్రీనివాస్ రెడ్డి దంపతులతో కలిసి మంగంపల్లి గ్రామంలో కేక్ కట్ చేశారు. ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని యువత ఆకాంక్షించారు. మండల కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించిన అభ్యర్థులు ఘన విజయం సాధించే విధంగా పని చేయాలని పెళ్లి రోజు వేడుకకు వచ్చిన కార్యకర్తలకు ఆయన సూచించారు.

## డెంగ్యూ నివారణ పై ర్యాలీ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకొని గోపాలపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ దగ్గర ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ క్లవెన్ మార్క్ సిహెచ్ఓ సిద్ధ గౌడ్ సూపర్వైజర్లు సుచిత్ర కౌసల్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి : మండల ఎంపీడీవో అధికారిపావని



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అధికారులు చూడాలని మరికల్ మండల ఎంపీడీవో అధికారి పావని అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామా పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అధికారులు నీటి సమస్య లేకుండా చూడాలని ప్రతి వాడవాడలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ గేటు వాళ్లను కూడా పరిశీలించాలన్నారు. మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఆమె వివరించారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ




**వడ్డేపల్లి మేజర్ న్యూస్ .** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా రాజోలి మండలకేంద్రంలో ప్రాధమిక ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. రాజోలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రము నుండి ప్రారంభమైన ర్యాలీ గ్రామ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రాజోలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ దోమలు పుట్టకుండా,కుట్టకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. డెంగ్యూ వ్యాధిని నియత్రించుటకు సమాజం లో కలిసి పనిచేయాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని, దోమలను లార్వా దశ లోనే నిర్మూలించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం వలన డెంగ్యూ వస్తుందని ఆయన అన్నారు. పగటి పూట ఈ దోమలు కుట్టడం వలన డెంగ్యూ వ్యాధి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్, రంజిత్‌కుమార్, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శివకుమార్



**రాజాపూర్ మేజర్ న్యూస్:** పార్టీ కోసం పరితపిస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివకుమార్ అన్నారు. గురువారం ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమావేశమైనట్టు ఆయన తెలిపారు. పార్టీ కోసం పరితపించే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారని శివకుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీని భుజాలపై వేసుకుని కష్టపడ్డ పత్రి కార్యకర్తలను గుర్తిస్తామని అలాగే రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ మద్దతుతో బరిలో ఉండే అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు ఈ సందర్భంగా శివకుమార్ పేర్కొన్నారు.

# 18 నుండి తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీ ప్రారంభం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ చెయడం కోసం ఈ నెల 18 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీ నీ ప్రారంభిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీని 30 జిల్లాలలో ఉన్న ఉద్యమకారులను సంప్రదించి వారి పోరాటాలను చిత్రీకరిస్తామని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇస్తానన్న పెన్షన్, 120 గజాల స్థల హామీని కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 2 నాటికి రాష్ట్రం ఏర్పాటయి దశాబ్దం అవుతున్నందున, ఈ ఉత్సవాలను తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సాధన ఉత్సవాలుగా జరపాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొంత రాష్ట్రంలో సైతం రోజురోజుకు పెరిగిపోతున్న సీమాంధ్ర కార్పోరేట్ వర్గాలు, మార్వాడీల ఆధిపత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఉద్యమకారుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి, కన్వీనర్లు బాలయ్య ,వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు వీరస్వామి, విష్ణువర్ధన్ ,కోశాధికారి జంగా సుదర్శన్, నరేందర్ గౌడ్ ,మహేశ్వర్ రెడ్డి, రాంబాబు, సందీప్, గగన్ కుమార్, ఇంద్ర కుమార్ ,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రాన్యూల్స్' త్రైమాసిక ఫలితాలు విడుదల

హైదరాబాద్, మే 2024: వర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ 'గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్' మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం, ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. క్యూ4ఎఫ్వై24 కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 11,758 మిలియన్లు, ఇది రెండు శాతం క్షీణించింది. జీపీఐ తయారీ ఉత్పత్తులు 41 శాతం పెరిగాయి. ఉత్తర అమెరికా నుంచి రాబడి వాటా క్యూ4 ఎఫ్వై23లో 58 శాతం నుంచి క్యూ4 ఎఫ్వై24లో 70 శాతం పెరిగింది. పారా ఏపీఐ విక్రయాల పరిమాణం, ధరలో క్షీణత ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్స్ (పీఎఫ్ఐ), ఫినిష్డ్ డోసేజ్లు క్యూ4ఎఫ్వై24కి వరుసగా 14 శాతం, 13 శాతం, 73 శాతం కార్యకలాపాల ద్వారా రాబడిని అందించాయి. ఆర్వోసీఈ 21.2 శాతం సంవత్సరంతో పోలిస్తే 16.5 శాతం వద్ద ఉంది. నికర రుణం రూ. 8,421 మిలియన్లు, ఈబీఐటీడీఏ నికర రుణం 0.98 వద్ద ఉంది. ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృాఎష్ణ ప్రసాద్ చిగురుపాటి మాట్లాడుతూ క్యూ4, పూర్తి సంవత్సరానికి స్థూల మార్జిన్‌లో బలమైన పెరుగుదలను కలిగి ఉన్నామన్నారు. యూఎస్, యూరప్ నుంచి వస్తున్న ఫార్ములేషన్ షేర్లలో నిరంతర వృాఎద్ధి మా ప్రపంచ విస్తరణ వ్యూహంలో ఒక భాగం అన్నారు. కొత్త ఉత్పత్తుల నుంచి అధిక సహకారం, సైబర్ సంఘటన, తక్కువ పారాసెటమాల్ డిమాండ్ కారణంగా ఆర్థిక సంవత్సరం సంఖ్యలు అంచనాల కంటే తక్కువగా ఉన్నాయన్నారు. భవిష్యత్తు వ్యూహాలు అమలుపై సంతోషంగా ఉన్నామని తెలిపారు. **గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి...** (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మేము కూడా ఉన్నాం. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి పది తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఎనిమిది భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో రెండు ఉన్నాయి. యూఎస్ ఎఫ్డీఏ, ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ,సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యూహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ, హలాల్ నుంచి రెగ్యులేటరీ



ఆమోదాలను కలిగి ఉంది. సేఫ్ హార్బర్: ఈ డాక్యుమెంట్ విడుదల తేదీ నాటికి కంపెనీ కార్యకలాపాలపై సాధారణ నేపథ్య సమాచారాన్ని అందించడమే ఉద్దేశం. ఇక్కడ ఉన్న సమాచారం సాధారణ సమాచార ప్రయోజనాల కోసం, అంచనాల ఆధారంగా ఉంటుంది. పెట్టుబడిదారులు కంపెనీ షేర్లను సబ్‌స్క్రయిబ్ / కొనుగోలు చేయాలనే సిఫార్సుగా పరిగణించరాదు. కంపెనీ ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారంటీని ఇవ్వదు. ఇక్కడ ఉన్న ఏదైనా సమాచారం న్యాయమైన, లేదా కచ్చితత్వానికి సంబంధించి ఎటువంటి బాధ్యత లేదా బాధ్యతను అంగీకరించదు. ఈ విడుదలలో నిర్దిష్ట 'ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్మెంట్' ఉండవచ్చు. ఈ స్టేట్‌మెంట్‌లు అంచనాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి రిస్కులు, అనిశ్చితులకు లోబడి ఉంటాయి. ఇవి వాస్తవ ఫలితాలు ప్రకటనలకు భిన్నంగా ఉంటాయి. వాస్తవ ఫలితాలు మా అంచనాలకు భిన్నంగా ఉండడానికి కారణమయ్యే ముఖ్యమైన అంశాలు.. భారతదేశంలోని ఇతర సాధారణ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు, మా వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయగల సామర్థ్యం, మా పరిశోధన, అభివృాఎద్ధి ప్రయత్నాలు, వృాఎద్ధి, విస్తరణ ప్రణాళికలు సాంకేతిక మార్పులు, రూపాయి, ఇతర కరెన్సీల విలువ, భారతీయ,అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు, భారత, ప్రపంచ ఔషధ పరిశ్రమలకు వర్తించే చట్టాలు ల, నిబంధనలలో మార్పు, పెరుగుతున్న పోటీ, భారతదేశంలో లేదా మరేదైనా దేశంలో రాజకీయ పరిస్థితులలో మార్పులు, విదేశీ మార్పులు భారతదేశంలో మార్పిడి నియంత్రణ నిబంధనలు. ఏదైనా ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్‌మెంట్‌లను అప్‌డేట్ చేయడానికి లేదా సవరించడానికి కంపెనీకి లేదా దాని డైరెక్టర్‌లకు, అనుబంధ సంస్థలు లేదా ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత ఉండదు. పాఠకులు వారి స్వంత తీర్పును ఉపయోగించవచ్చు. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఏదైనా విషయంపై నిర్ణయం తీసుకునే ముందు వారి సొంత గణనలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఈ విడుదలలో ఏ భాగాన్ని పునరుత్పత్తి, కోట్ లేదా సర్క్యులేట్ చేయకూడదు.

# భారతదేశం యొక్క అతిపెద్ద , విప్లవాత్మక జెన్ ఏఐ ప్లాట్‌ఫారమ్ హనూమాన్

## భారతదేశం నుండి ప్రపంచానికి, ఇప్పుడు 98 భాషలలో అందుబాటులో

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; దేశం యొక్క విభిన్న భాషా, సాంస్కృాఎతిక వారసత్వం పై ఆధారపడి ఎస్ఎంఎల్ ఇండియా, 3ఏఐ హోల్డింగ్ లిమిటెడ్ లు భారతదేశం కోసం జెన్ ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి 12 భారతీయ భాషలతో సహా 98 అంతర్జాతీయ భాషలలో అత్యంత సరసమైన జెన్ ఏఐ ప్లాట్ఫారమ్ 'హనూమాన్'ని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించాయి. జెన్ ఏఐ యొక్క శక్తిని మంచి కోసం ఉపయోగించాలనే వేదిక యొక్క నిబద్ధతను సూచిస్తూ భగవంతుడైన హనుమంతుని పేరు నుండి ఈ హనూమాన్ ఉద్భవించింది. హనూమాన్ను ఎస్ఎంఎల్ ఇండియా 3ఏఐ హోల్డింగ్ సంయుక్తంగా అభివృాఎద్ధి చేశాయి. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారులను చేరుకోవాలని ఈ ప్లాట్ఫారమ్ లక్ష్యంగా పెట్టుకుంది. వెబ్, యాప్ లలో అందుబాటులో ఉన్న 12 భారతీయ భాషలలో హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, ఒడియా, పంజాబీ, అస్సామీ, తమిళం, తెలుగు, మలయాళం, సింధీ ఉన్నాయి. అదనంగా, హనూమాన్ ఇంగ్లీష్, స్పానిష్, ఇటాలియన్, జర్మన్, జపనీస్, కొరియన్, ప్రపంచవ్యాప్తంగా 80 ఇతర భాషలతో సహా అనేక ప్రపంచ భాషలకు మద్దతు ఇస్తుంది. 3ఏఐ హోల్డింగ్ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ ప్రసాద్ మాట్లాడుతూ ఏఐ అనేది కొందరికి మాత్రమే కాకుండా, ప్రతి భారతీయుడికి అందుబాటులో ఉండే సాధనంగా నిర్ధారించడం మా లక్ష్యం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరించే ఈ నిబద్ధతను హనూమాన్ ప్రదర్శిస్తుంది. హనూమాన్ను ప్రత్యేకంగా నిలిపే అంశం ఏమిటంటే , ఇది భారతదేశంలో, భారతదేశం కోసం నిర్మించబడింది, భారతదేశంలో స్టోర్ (డేటా) చేయబడుతుంది. ఎస్ఎంఎల్ ఇండియాతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, మేము ఏఐ అందరికీ అందుబాటులో ఉంచనున్నాము. జెన్ ఏఐ తో వ్యక్తులను శక్తివంతం చేయడం ద్వారా, మేము ఆవిష్కరణకు అపూర్వమైన అవకాశాలను తెరువగలమని, తద్వా రా దేశ వృాఎద్ధికి దోహదపడగలమని గట్టిగా నమ్ముతున్నాము అని అన్నారు. ఎస్ఎంఎల్ ఇండియా సహ-వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, భారతదేశంలో ఏఐ ఆవిష్కరణ యొక్క కొత్త శకానికి హనూమాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మేము మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారుల జీవితాలను ప్రభావితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. 80% భారతీయులు ఇంగ్లీషును ఉపయోగించలేరు, అందువల్ల, భారతీయ భాషలకు మద్దతు ఇవ్వడానికి హనూమాన్ యొక్క సామర్థ్యాలు భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ జెన్ ఏఐ ని అందుబాటులోకి తెస్తాయి.

### 'తెలుగు ప్రముఖుల అభిమానిగా' మద్ధాళి రఘురాం కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో డా.మద్దాళి ఉషాగాయత్రికి ఘనసన్మానం జరిగింది. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని హంస పురస్కార గ్రహీత,నృత్యగురువు డా.మద్దాళి ఉషాగాయత్రి అందుకున్న సందర్భంగా ఈ సత్కారం జరిగింది.తెలుగు ప్రముఖుల అభిమానిగా-కవితాసంకలనం ఆవిష్కరణ జరిగింది. కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఈ కవిత్వాన్ని రచించారు. నంది అవార్డు గ్రహీత డి.సురేఖామూర్తి నిర్వహించిన లలిత సంగీత విభావరి అలరించింది.రిటైర్డ్ ఐఎఎస్ డా.కేవీరమణాచారి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్.గోపీ,డా.వోలేటి పార్వతీశం, శైల జామిత్ర,టీవీవీ అయ్యవారు,,బీవీఎస్ఎస్ ప్రకాశరావు లు అతిథులుగా పాల్గొన్నారు. వీవీరాఘవరెడ్డి పాల్గొన్నారు.



హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యంచారికి తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు గౌరవ బిరుదు అందజేసి ఘనంగా సన్మానించారు... **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# రెక్కలు తొడిగి రెపరెపలాడే

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వర విహారం కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గాయకులు శ్రీరామ్ ద్రోణం రాజు ఆద్వర్యం లో త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.రెక్కలు తొడిగి రెపరెప లాడే -శీర్షికనగాయనీ గాయకులు తెలుగు హింది తమిళ సినీ గీతాలను ఆలపించారు.వెలవలపల్లి సీతారామ శాస్త్రి /కాకినాడ ను సత్కరించారు. తోట శ్రీ లక్ష్మి లక్ష్మి శాంతి పి.రమా దేవి కల్పనా బాలాజీ శిరీష శ్రీలక్ష్మి ప్రదీప్ చంద్ర ఫణి ప్రకాష్ జాస్యుల రామకష్ణ శర్మ వీ ఎం టాగూర్ ..గాయనీ గాయకులు పాటలు పాడారు.డాక్టర్ హరికుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.డాక్టర్ ఎం కే రాము త్రినాద్ రావు జీవీరావు కీర్తి రెడ్డి వంశీ క్రిష్ణ శ్రీధర్ రెడ్డి దైవజ్ఞ శర్మ అనిత హరి హనుమాండ్ల అరుణ అతిధులుగా హాజరయ్యారు.



జూబ్లీహిల్స్ లోని హోటల్ దసపల్లాలో గురువారం జరిగిన టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. **మేజర్ న్యూస్ కొంపల్లి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోదీని సన్మానిస్తున్న సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి

సూర్య
17 - 5 - 2024 శుక్రవారం

# సోమాలియా బాలిక కడుపులో మూడున్నర కిలోల కణితి

## తొలగించిన కిమ్స్ కడల్స్ వైద్యులు, కుడివైపు మూత్రపిండం కూడా తొలగింపు






హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆఫ్రికాలోని సోమాలియా దేశానికి చెందిన ఒక పద్నాలుగేళ్ల బాలిక కడుపులో ఏకంగా 3.7 కిలోల కణితి ఉంది. దాని కారణంగా ఆమె తీవ్రంగా బాధపడుతూ సొంత దేశంలో కొన్ని ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడి వైద్యులు సీటీస్కాన్ లాంటి పరీక్షలు చేసి, కణితి ఉందని గుర్తించారు. అయితే అది కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని ఉంది. సికింద్రాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స చేసి, ఊరట కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ లాప్రోస్కొపిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎం. యోగనాగేందర్ తెలిపారు. సోమాలియాకు చెందిన 14 ఏళ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతోంది. దాంతోపాటు ఆమెకు ఆకలి లేదు. దీంతో సొంత దేశంలో ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడ సీటీ స్కాన్ తీసిన వైద్యులు కడుపులో పెద్ద కణితి ఉందని, అయితే రక్తనాళాలకు అతుక్కుని ఉండటంతో ఇక్కడ శస్త్రచికిత్స చేయలేమని చెప్పారు. భారతదేశానికి వెళ్లాలని సూచించారు. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చిన బాలిక తల్లిదండ్రులు ఇక్కడ వివిధ ఆస్పత్రులను సంప్రదించిన తర్వాత సికింద్రాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ బాలికకు తగిన పరీక్షలు చేయగా, కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని, అక్కడి నుంచి దాదాపు ఉదరభాగం మొత్తం వ్యాపించిన కణితి ఉన్నట్లు తేలింది. దాంతో పీడియాట్రిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్టు డాక్టర్ అవినాష్ రెడ్డితో కలిసి మొత్తం బృందం ఈ బాలికకు శస్త్రచికిత్స చేశాము. రక్తనాళాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అత్యంత నేర్పుతో ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. మూత్రపిండానికి అతుక్కుని ఉండటంతో కుడివైపు మూత్రపిండాన్ని సైతం తొలగించాల్సి వచ్చింది. బయటకు తీసిన తర్వాత కణితిని పరీక్షిస్తే,అది ఏకంగా 3.75 కిలోల బరువు ఉంది. బయాప్సీకి పంపగా,అది కేన్సర్ కాదని.. సాధారణ కణితేనని తెలిసింది.ఇప్పుడు ఆ బాలిక కు ఒక మూత్రపిండం మాత్రమే ఉంది. అయినా ఆమె జీవితానికి ఎలాంటి ధోకా లేదు. అయితే దీర్ఘకాలం పాటు నొప్పి నివారణ మందులు వాడకపోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం మాత్రం అవసరం. ఈ విషయాలన్నింటినీ బాలిక కు, ఆమె తల్లిదండ్రులకు వివరించమని డాక్టర్ ఎం. యోగనాగేందర్ చెప్పారు. ఉదర భాగం మొత్తం ఆక్రమించిన ఇంత పెద్ద కణితిని తీసేసిన తర్వాత ఆ కుటుంబం ఎంతో సంతోషించింది. ఇప్పుడు ఆ బాలిక కూడా ఎంతో ఆనందంగా ఉంది. ఆ కుటుంబ సభ్యులందరూ డాక్టర్ యోగా నాగేందర్, డా. అవినాష్, పీడియాట్రిక్ శస్త్రచికత్స బృందానికి మరియు కిమ్స్ కడల్స్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచవ్యాప్తంగా 1 మిలియన్ కు పైగా వ్యాపారులకు శక్తినిచ్చేలా ఉబెర్ ఈట్స్ కు తోడ్పాటు అందించిన ఉబెర్ భారతదేశపు టెక్ బృందం

హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ వ్యాపారులను అధిగమించిన మైలురాయిని ఉబెర్ జరుపుకుంటున్న వేళ, ఈ విజయాన్ని సాధ్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారతదేశం లో ఉన్న దాని ఇంజినీరింగ్ టీమ్ సంతోషిస్తుంది. ఉబెర్ ఈట్స్ లోని వ్యాపారులలో రెస్టారెంట్లు, కేఫ్లు, కిరాణా దుకాణాలు మరియు యాప్ ద్వారా కస్టమర్లను చేరుకునే ఇతర సౌకర్యవంతమైన అవుట్లెట్లను కలిగి ఉన్న వారు వున్నారు. ఇండియాకు చెందిన టెక్ టీమ్లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల వ్యాపారుల నెట్వర్క్కు మద్దతు ఇచ్చేలా ఉబెర్ ఈట్స్ సాంకేతికతను రూపొందించాయి.ఉబెర్ ఈట్స్ ప్రయాణం ఒక దశాబ్దం క్రితం, లాస్ ఏంజిల్స్లో కేవలం కొన్ని రెస్టారెంట్లతో ఉబెర్ ఫ్రెష్ గా ప్రారంభమైంది. అప్పటి నుండి, ఈ వ్యాపారం విశేషమైన వృద్ధి మరియు ఆవిష్కరణలను చూసింది. ప్రస్తుతం , 45 దేశాలలో 6,000 నగరాల్లో ప్రముఖ ఆహార పంపిణీ వేదికగా అభివృద్ధి చెందింది. ఈ స్మారక మైలురాయి ఉబెర్ ఈట్స్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, అదే సమయంలో వ్యాపార వృద్ధి మరియు పరిణామంలో భారతదేశ ఇంజినీరింగ్ మద్దతు కేంద్రాల పాత్రను కూడా నొక్కి చెబుతుంది. ఈ మైలురాయిపై ఉబర్ ఇంజినీరింగ్ డైరెక్టర్ మరియు ఈట్స్ ఇంజినీరింగ్ హెడ్ జైతీర్థ్ పట్వారీ మాట్లాడుతూ ఈ మైలురాయి ఉబెర్ అంతటా ఉన్న జట్ల కృషికి నిదర్శనం. మా మర్చంట్ టెక్ భారతదేశం నుండి మద్దతు అందిస్తుంది. మా విజయం లో అంతర్భాగమైన వ్యాపారులను సానుకూలంగా ప్రభావితం చేయడానికి మేము చేస్తున్న ప్రయత్నాల పట్ల మేము గర్విస్తున్నాము. భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతులైన సాంకేతిక బృందాలు ఫుడ్ డెలివరీ యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడం తో పాటుగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారులు మరియు కస్టమర్ల జీవితాలను మెరుగుపరుస్తూనే ఉన్నాయని అన్నారు. వ్యాపారులు తమ వ్యాపారాన్ని ప్లాట్ఫారమ్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు వీలుగా, గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆవిష్కరణలను మాపింగ్ చేయటంలో ఈ బృందం కీలకపాత్ర పోషిస్తోంది. ఈ బృందం చేసిన కొన్ని **ఆవిష్కరణలలో** ... : మెనూ రీడర్: ఉబెర్ ఈట్స్ మార్కెట్ప్లేస్లో రెస్టారెంట్ మెనులను సజావుగా ఆన్బోర్డ్ చేయడానికి అధునాతన కంప్యూటర్ విజన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తితో కూడిన ఫీచర్ ఇది . కోవిడ్ మహమ్మారి సమయంలో ఇది చాలా కీలకమైనది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది రెస్టారెంట్లు ప్రజలు ఇంటి లోపల ఉండిపోయినప్పటికీ వ్యాపారాన్ని కొనసాగించటానికి తోడ్పడింది.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలోచన- మన కర్తవ్యంపై సమీక్ష సమావేశం

## ఈ నెల 17న ట్యాంక్ బండ్ పై జరిగే ఆరాధన మహోత్సవం విజయవంతం చేద్దాం-రాయ బండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త,కాలజ్ఞాన సృష్టికర్త, మూఢనమ్మకాలను తరిమికొట్టిన మహానుభావుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కవి, సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి లు కొనియాడారు. గురువారామ్ బ్రహ్మంగారి ఆలోచన -- మన కర్తవ్యం అనే అంశంపై కొత్తపేట వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో సమావేశం రాయబండి పాండురంగ చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ అంటరానితనం తీవ్రంగా అమలవుతున్నా ఆ రోజుల్లో కుల మత వర్గా వర్ణాలకు అతీతంగా జ్ఞానాన్ని బోధించిన మహా జ్ఞాని అని, బ్రహ్మంగారు స్త్రీ జాతిపక్షపాతి అని సమాజంలోని మూఢనమ్మకాల విశ్వాసాలను ఖండిస్తూ సమాజంలో మార్పు కోసం 450 సంవత్సరాల క్రితమే పోరాడాలని ఆయన చెప్పినవన్నీ ముందుచూపుతో కాలజ్ఞానం రాశాడని ఈనాటికీ నిజమవుతున్నాయని అన్నారు.కొత్త అధ్యాయాన్ని సృష్టించిన చైతన్య మూర్తి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడారు. అదేవిధంగా ట్యాంక్ బండి పై ఉన్న బ్రహ్మంగారి విగ్రహం దగ్గర ఈనెల 17వ తేదీన బ్రహ్మంగారి ఆరాధన కార్యక్రమం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ హాజరై ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని పాండురంగ చారి పిలుపునిచారు. ఈ సమావేశంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారోజు సునీల్ కుమార్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రాములు, వర్కర్స్ పార్టీ నాయకులు బడే అజయ్ కుమార్, కృష్ణమాచారి, శ్యాంసుందర్, సోమేశ్వరరావు, శ్రీకాంతాచారి, విజయలక్ష్మి, వరలక్ష్మి, రాజేశ్వరరావు,వెంకట్ రెడ్డి,పాండురంగ చారి, అన్నదానం భాస్కర్, లింగాచారి,వెంకటాచారి,,శివతేజ బాబు, శ్రీనివాస్, చల్లా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చల్లగా



మండే వేసవిలో వాహనదారులకు పాదా చారులకు చల్లని నీడ నిచ్చే పరదాను అందించిన దాత ఎవరో గ్రేట్ కదా.సిటీ లైట్స్ బాటా సికింద్రాబాద్ లో ఈ సీన్ మేజర్ న్యూస్ కు చిక్కింది.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నూతన పరిశోధనాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన డబ్ల్యుఎస్ ఆడియాలజీ

## ప్రారంభించిన జయేష్ రంజన్ ఐ.ఏ.ఎస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వినికిడి సహాయ పరిశ్రమలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న డబ్ల్యుఎస్ ఆడియాలజీ హైదరాబాద్లో తన నూతన పరిశోధనాభివృద్ధి (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్) కేంద్రాన్ని ప్రారంభించింది. కంపెనీ విస్తరణలో భారత్లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, భారతదేశ జనాభాలో 6.3% మంది గణనీయమైన శ్రవణ నష్టంతో బాధపడుతున్నా రు. ప్రపంచవ్యాప్తంగా, 1.6 బిలియన్లకు పైగా వ్యక్తులు ఏదో ఒక రకమైన వినికిడి లోపంతో బాధపడుతున్నారు అయితే 20శాతం కంటే తక్కువ మందికి అవసరమైన వినికిడి సాధనాలు అందుబాటులో ఉన్నాయి. **ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ లీడర్షిప్.** హైదరాబాద్ పరిశోధనాభివృద్ధి కేంద్రం తమ నెట్వర్క్లో ఎంతో కీలకమైనదని, వినియోగదారు అనుభవాలు, ఫలితాలను గణనీ యంగా మెరుగుపరచడానికి అత్యాధునిక సాంకేతికతలతో తమ ఉత్పత్తి అభివృద్ధిని మెరుగుపరుస్తుందదని అని డబ్ల్యుఎస్ ఆడియాలజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జోర్గ్ బ్రాండ్ట్ అన్నారు. హైదరాబాద్లో కొత్త హబ్ కేవలం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి మాత్రమే కాదని, ఇది టాలెంట్ డెవలప్మెంట్,రీసెర్చ్ స్థానిక సంస్థలతో సహకారం కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. వినికిడి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తాము మార్గనిర్దేశం చేయాలనుకుంటున్నామని అన్నారు. స్థానిక, ప్రపంచ అవసరాలు తీర్చేలా పరిశోధనా భివృద్ధి కేంద్రం వినికిడి పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి స్థానిక మార్కెట్ అవసరాలతో ప్రపంచ సాంకేతిక ధోరణులను సమతుల్యం చేయడానికి అనుగుణంగా తీర్చిదిద్దు తున్నామ న్నారు. 250 మందికి పైగా ఇంజనీర్ల సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని తీర్చిద్దిద్దామన్నారు.స్థానికంగా ఉన్న ప్రతిభకు, అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను ఉపయోగించడం, వినియోగదారు అవసరాలకు మరింత సూక్ష్మంగా గుర్తించి సరి చేయడానికి, వినికిడి సంరక్షణ నిపుణుల కోసం వర్క్ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడం, రోగి పరస్పర చర్యలను క్రమబద్ధీకరించడం, వినూత్న విధానాలను అన్వేషించడం తదితర కీలక అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

# ఘనంగా జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు

## పలువురికి పండ్లు పంపిణీ చెసిన జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.జన్మదినాన్ని పురస్కరించుకుని జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా పలు విశేష పూజలు నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా అర్చనలు జరిపారు.పలువురికి ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కట్టెల నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎదురుగా ఆకలితో ఉన్న వ్యక్తి కనబడితే మొదట వారి ఆకలి తీర్చిన తరువాతనే తన ఆకలిని తీర్చుకునే ప్రయత్నం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు.సాయంత్రం జరిగిన కెక్ కటింగ్ సంబరాలు అంబరాన్నంటాయి.పలువురు పుర, నగర ప్రముఖులు, బంధువులు, స్నేహితులు ఫోన్లు, వాట్సాప్ మేసేజ్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉరుములతో జల్లులు కురిసే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్త పడాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట, మేజర్‌న్యూస్:** ఈనెల 17నుండి 31వరకు తెలంగాణా అంతటా ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో కూడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడవచ్చు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా, పండించిన వరిని రక్షించుకోవడానికి రైతులు రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. పండించిన వరి గింజలు తడిసిపోని విధంగా నిల్వ చేయాలి. పండించిన వరి గింజలను కప్పడానికి టార్పాలిన్ లను ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** షెడ్యూల్డు కులాల వసతి గృహాల్లో చదువుకుంటూ ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అభినందించారు. షెడ్యూల్డు కులాల వసతి గృహాల్లో చదువుకుంటూ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు ఆన్లైన్లో ఈనెల 31 లోగా వర్సీస్ అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మాస్టర్స్, పీహెచ్ డీ రీసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాన్ని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## క్రాప్ లోన్ మాఫీ కోసం దరఖాస్తు ఆహ్వానం



**వెల్దండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రంలో క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు తమ ఆధార్ కార్డు జిరాక్స్, 2 పాస్ ఫోటోల తోపాటు ఫోన్ నంబర్ కార్యాలయంలో అందజేయాలని సహకార సంఘం చైర్మన్ ఉడతల భాస్కర్ రావు, సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ గురువారం ఒక పాటలో తెలిపారు. రైతులు వెంటనే తమ జిరాక్స్ పత్రాలు అందజేయాలని వారు పేర్కొన్నారు. ఆయన పత్రాలు అందించిన రైతులకు మాత్రమే పంట రుణమాఫీ వర్తిస్తుందని వారు పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** వానాకాలం సిజన్ కు రైతులకు జీలుగు విత్తనాలు మండలంలోని గుడేబల్లూర్ ఆగ్రో రైతు సేవా కేంద్రంలో అందుబాటులో కలవు అన్ని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగు విత్తనాల వాడటం వల్ల భూసారం పెరిగి పొలానికి బలం చేకూరుడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందన్నారు. సబ్సిడీలో భాగంగా (పచ్చిరొట్ట పైరు) జీలుగు విత్తనాలు 30 కిలోల బస్తాకు కేవలం 1,116 రూపాయలు చెల్లించి రైతులు లబ్దిపొందాలన్నారు. కావున మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# విద్యార్థులకు యూనిఫామ్‌లను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కొత్త యూనిఫామ్‌లను తయారు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్‌ల తయారీ పై డి.ఆర్.డి ఏ, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థుల వివరాలు, వారికి కుట్టించే దుస్తుల (యూనిఫామ్) కొలతలు సిద్ధంగా ఉన్నాయా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వివిధ తరగతులలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బల్క్ క్లాత్ శుక్రవారం వస్తుందని, మండలాల వారీగా ఏపీఎంఓలు ఆక్లాత్‌ను తీసుకుని శనివారం మాస్టర్ ట్రైనర్లతో సైజ్ లను కట్ చేయించి ఆదివారం సాయంత్రంలోపు మహిళా సంఘాలకు అప్పగించాలని ఆదేశించారు. ఈనెల 20 నుంచి యూనిఫాంల స్టిచ్చింగ్ (కుట్టే) ప్రక్రియను ప్రారంభించాలన్నారు. రోజూ ఎన్ని జతలయూనిఫామ్‌లు కుట్టారనే వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలలో ఎంతమంది మహిళలు టైలర్లు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్లను కుట్టడానికి వారి వద్ద కుట్టు మిషన్లు సిద్ధంగా ఉన్నాయా? కుట్టడానికి అవసరమైన సామాగ్రి అందుబాటులో పెట్టుకునేలా అధికారులు టైలర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కుట్టు మిషన్లు చెడిపోతే వెంటనే మరమ్మతు చేసేందుకు ఒక మెకానిక్‌ను అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓ రాజేశ్వరికి కలెక్టర్ సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభమయ్యేలోపు విద్యార్థులకు ఇచ్చేందుకు యూనిఫాంలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ మాయాంక్ మిత్తల్ డిఆర్డిఓ రాజేశ్వరి, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను, నర్సరీలను తనిఖీ చేసిన డిఆర్డిఓ ఓబులేష్

### - ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు పెంచుకోండి - పర్యావరణాన్ని కాపాడుకుందాం :డిఆర్డిఓ ఓబులేష్






**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంతో పాటు జటప్రోలు, గోప్లాపూర్ వరి కొనుగోలు కేంద్రాలను మరియు నర్సరీలను గురువారం తనిఖీ చేసిన డిఆర్డిఓ ఓబులేష్ ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జటప్రోలు వరి కొనుగోలు కేంద్రం లో వరి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చినటువంటి రైతుల వడ్లను వెంట వెంటనే కాంటలు వేయించి రైస్ మిల్లర్లకు పంపించినందుకు జటప్రోలు వరి కొనుగోలు కేంద్రం ఏపీఎం గౌస్ను మరియు సభ్యులను అభినందించారు. అదేవిధంగా అక్కడ ఉన్న వాళ్లకు కొన్ని సూచనలు సలహాలు ఇస్తూ రైతులతో కొన్న వడ్లను వెంటనే రైస్ మిల్లులకు పంపాలి. వర్షాలు వచ్చే సమయంలో రైతుల వడ్లు తడవకుండా వాళ్లకు తగు జాగ్రత్తలు చెప్పాలి. మంచినీటి వసతిని కల్పించాలి, అదేవిధంగా మండలంలోని నర్సరీలను పరిశీలించి జూన్ నెలలో హరితహారం మొదలవుతుంది కావున ఇప్పుడున్న మొక్కలను ఏ స్థాయిలో ఉన్నాయో అవి పర్యనులోకి తీసుకొని ,కొన్ని నర్సరీలో మొక్కలు తక్కువగా ఉంటే మండలంలో ఉన్న మరొక నర్సరీ నుండి సరిపడాల్సిన మొక్కలను సమకూర్చుకోండని ఆయన పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలకు నిరంతరం నీటిని అందించండి అని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచుకోవాలని ఆ మొక్కలు ఉన్నందుకు మనకు మంచి ఆక్సిజన్ దొరుకుతుందని, అందుకే మనం రోగాల బారిన పడకుండా జీవిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్కరు కనీసం ఐదు మొక్కలను పెంచుకోవాలని ఆయన ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో ,ఏపీఎం ,ఈజీఎస్ సిబ్బంది వరి కొనుగోలు కేంద్రల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికాణి శ్వేత ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద డే స్కాలర్స్, రెసిడెన్సియల్ పాఠశాలల్లో 1వ తరగతిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం 01-06-2018 నుంచి 30-05-2019 వరకు పుట్టిన, 5 తరగతి ప్రవేశానికి 4వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్ జత చేయాలన్నారు. జిల్లాకు మొత్తం 57 నాన్ రెసిడెన్సియల్ మరియు 59 రెసిడెన్సియల్ సీట్లు కేటాయించడం జరిగింది అన్నారు.అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు గ్రామీణ ప్రాంతాల్లో, రూ.2లక్షల లోపు పట్టణ ప్రాంతాల వారికి ఉండాలన్నారు.కుల, ఆదాయ, రేషన్ కార్డు, 2 పాస్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలని చెప్పారు. బాలుర బాలికల పాఠశాలలో ప్రవేశానికి ఫారాలు 18-05-2024 నుంచి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితంగా పొందగలరు, దరఖాస్థులను పూర్తి చేసి స్వయంగా కార్యాలయంలో సమర్పించాలన్నారు. చివరి తేదీ 07-06-2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.ఇతర వివరాల కోసం 9603117181 మరియు 7981067369 నెంబర్లను సంప్రదించగలన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757